ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 118-L (NS)**

**Code No. : 118-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.Ed. FIRST YEAR

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ

# FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(తెలుగు భాషాంతర)

(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**(New Syllabus)**

ದಿನಾಂಕ : 21. 05. 2019 ]

Date : 21. 05. 2019 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

## భాగము - I

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. పరిసరంలో జైవిక మరియు అజైవిక అంశాల పరస్పర అవలంబనకు ఉదాహరణం

   (A) కార్బన్ చక్రం (B) జల చక్రం

   (C) నైట్రోజన్ చక్రం (D) ఇవన్నియూ

2. 'చేపపెంపకం' గూర్చి పాఠం నేర్పునపుడు కింది ఈ ప్రదేశపు విద్యార్థికి అనుభవాత్మక అభ్యసనం కల్గుతుంది

   (A) తీరప్రాంత ప్రదేశం (B) పీఠభూమి ప్రదేశం

   (C) కొండప్రాంత ప్రదేశం (D) ఎడారి ప్రదేశం

3. 'ప్రాథమిక విద్య' యొక్క ప్రముఖ అంశాలను దీనిలో చేర్చడమైనది

   (A) జాతీయ పాఠ్యప్రణాళిక చట్టం ( NCF – 2005 )

   (B) జాతీయ విద్యా విధానం ( 1986 )

   (C) కొఠారి కమిషను ( 1964-66 )

   (D) పాఠశాల విద్యయొక్క జాతీయ పాఠ్యప్రణాళిక చట్టం ( NCFSE – 2000 )

4. "ప్రకృతి మానవుని అవసరాలన్నింటిని సమకూర్చింది కాని మనిషి దురాశకు కాదు." ఇది ఎవరి అభిప్రాయం ?

(A) జాన్ డూయి (B) జీన్ పియాజె

(C) మహాత్మ గాంధి (D) బి.ఆర్. అంబేడ్కర్

5. పరిసర అధ్యయనపు ఉపాధ్యాయుడొకరు 'రవాణా వ్యవస్థ' గూర్చి పాఠం నేర్పునపుడు ముందుగా భూరవాణా గురించి తెలిపి తరువాత వాయు రవాణా గురించి తెల్పును. ఇక్కడ అధ్యాపకుడు అనుసరిస్తున్న విధానం

(A) పరిచితం నుండి పరిచయం వేపుకు

(B) సులభతరం నుండి కఠిణత వేపుకు

(C) శిశు కేంద్రితం నుండి ఉపాధ్యాయ కేంద్రితంవేపుకు

(D) పరిచితం నుండి అపరిచితం వేపుకు

6. బోధనలో దృక్-శ్రవణ వస్తువులు పరికరాల లక్ష్యం ఏమిటనగా

(A) నిర్ణీత విషయాలను స్పష్టంచేయుటకు లేదా పునర్విమర్శనచేయుటకు

(B) సంతోషాన్ని పెంచుటకు

(C) సమయాన్ని సదుపయోగం చేసుకొనుటకు

(D) సంవహనాన్ని పెంపొందించుటకు

7. వాహనాలనుండి వదలబడు వాయువులను పరీక్షించుటకుగల సంస్థ

(A) ప్రాదేశిక రవాణా సంస్థ (B) కాలుష్య నియంత్రణ సంస్థ

(C) రోడ్డు సంరక్షణా ప్రాధికారం (D) మహానగరపాలికె

8. పరిసర అధ్యయనంకు సంబంధించి కింది ఏ నిర్వచనం/నిర్వచనాలు సరికావు ?

I. ఇది పరిసరాన్ని గురించి సమగ్ర దృష్టికోణాన్ని పెంపొందిస్తుంది

II. ఇదొక సమ్మిశ్ర అధ్యయన క్షేత్రం

III. పిల్లలకు పరిసరాన్ని అనుభవించుటకు సహాయపడును

IV. ఇది ఏకోపాయ మార్గాన్ని అనుసరిస్తుంది

*వీటిలో :*

(A) II మరియు III సరైనవి (B) III మాత్రమే సరైనది

(C) I మరియు II సరైనవి (D) IV మాత్రమే సరైనది

9. పాఠశాల దశలో పరిసర విద్యను తప్పని సరి చేయాలి అనెడి ప్రజాశక్తియొక్క మనవిని సుప్రీం కోర్టులో ప్రవేశపెట్టిన వ్యక్తి

(A) మరియా మాంటెస్సోరి (B) జె. కృష్ణమూర్తి

(C) జాన్ డూయి (D) ఎం.సి. మెహతా

10. ఒకరి గ్రహణశక్తి, అభ్యసన, దృష్టికోణం, అభిప్రాయాలు మరియు నడవడికలపై చాలావరకు ఆధారపడియున్న విశాలమైన భావనా సంబంధిత లక్షణాలు ఇవి

(A) విలువలు (B) ప్రవర్తనలు / నడవడికలు

(C) ఆలోచనలు (D) పరికల్పనలు

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. భారతీయ సంస్కృతిలో పరిసరం మరియు దాని సురక్షత గూర్చి ఏమని ప్రస్తావించబడింది?
12. పరిసర అధ్యయనాన్ని ప్రాథమిక దశలో ఎందుకు పరిచయించబడింది అనుటకు *రెండు* కారణాలను తెల్పండి.
13. జలావరణ వ్యవస్థ మరియు ఎడారి పరిసర వ్యవస్థలలో అగుపించెడి ఆహారపు గొలుసులకు ఒక్కొక్క ఉదాహరణం తెల్పండి.
14. "పరిసరాలపై జాతరల ప్రభావం" - ఈ విషయాన్ని పరిసర అధ్యయన తరగతిలో ఎలా ఉపయోగించుకోవచ్చునో విశ్లేషించండి.
15. ప్రాథమిక పాఠశాల అధ్యాపకునిగా పరిసర అధ్యయనాన్ని నేర్పుటకు మీరు చేపట్టదగు పూర్వసిద్ధ చర్యలు ఏమిటి ?
16. మీరు సామాజిక సన్నివేశంలో ఏయే పనులకు నీటిని ఉపయోగించుకుంటారు ?
17. ప్రాథమిక దశయొక్క పరిసర అధ్యయనపు తరగతిలో ఉపయోగించదగు సహజ సంపన్మూలాలను పట్టీచేయండి.
18. పరిసర అధ్యయన తరగతి నిర్వహణలో శిశువు యొక్క సమాజం మరియు సంస్కృతిని ఎందువల్ల దృష్టిలో ఉంచుకోవాలి. స్పష్టీకరించండి.

## భాగము - III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) పరిసరం యొక్క ఏవేని *రెండు* భౌతిక మరియు జైవిక అంశాలను పేర్కొనండి.

*లేదా*

b) మనుష్యులు ప్రకృతి నుండి సంపూర్ణంగా స్వతంత్రులుగా ఉన్నారా ? వివరించండి.

20. a) 'ఆవాసం మరియు అభ్యసన'ల గురించి తెలిపెడి పొజిషన్ పేపర్ యొక్క ప్రాముఖ్యతను పట్టీచేయండి.

*లేదా*

b) మనోశాస్త్రం ప్రకారం 6 నుండి 10 సం॥రాల వయస్సుగల పిల్లల మానసిక లక్షణాలను పట్టీచేయండి.

21. a) పరిసర అధ్యయన పాఠంలో విషయాల విషయాధారిత కూర్పుయొక్క అనుకూలాలను తెల్పండి.

*లేదా*

b) ఏవేని ఐదు మైదానపు ఆటలను ( Outdoor game ) పట్టీచేసి, ఒకదానిని వివరించండి.

22. a) మీ ఊరి పాఠశాలల అభివృద్ధిలో SDMC, ప్రధానోపాధ్యాయుడు మరియు తల్లిదండ్రుల పాత్ర ఏమిటికి విశ్లేషించండి.

*లేదా*

b) మీ ఊరిలో మీరు ఆకాంక్షించెడి కనీసం మూడు అవసరమైన సార్వజనిక సేవలను తెల్పండి. అవి ఎందుకు అవసరం ? విశ్లేషించండి.

23. a) భౌతిక సన్నివేశంలో నీటి లక్షణాలు మరియు సాంస్కృతిక సన్నివేశంలో నీటి ప్రాముఖ్యత / మహత్వాన్ని గూర్చి చర్చించండి.

*లేదా*

b) ప్రాథమిక పాఠశాల దశలో పరిసర అధ్యయన అభ్యసనంలో 'చర్చా విధానం' సరైనది. చర్చించండి.

24. a) మీ పాఠశాలలో ఉత్పత్తియగు వివిధ రూపాల వ్యర్థాలను పట్టీచేయండి. వాటిని వేరుచేయు చర్చలను గురించి విశ్లేషించండి.

*లేదా*

b) ప్రాథమిక పాఠశాల పరిసర బోధనలో ఏయే మానవ వనరులను ఉపయోగించుకోవచ్చును ? విశ్లేషించండి.

25. a) పునః ఉపయోగింపదగు మరియు ఉపయోగింపలేని వనరులు అనగానేమి ? ఒక సరైన ఉదాహరణంతో వివరించండి.

*లేదా*

b) ప్రాథమిక పాఠశాల పరిసర అధ్యయన తరగతిలో ఉపయోగించెడి ఐదు ముద్రిత వనరులను పట్టీచేయండి. వాటిలో రెండింటిని వివరించండి.

26. a) పరిసర అధ్యయనపు ఉపాధ్యాయుడిగా మీరు పరిసర వనరుల మూలను ఎలా ఏర్పరచగలరు ?

*లేదా*

b) పరిసర అధ్యయన విషయపు IV లేదా V వ తరగతి యొక్క మీరే ఎంచుకున్న పాఠానికి 5E విధానపు పాఠ్యప్రణాళిక ( Lesson plan ) పాఠ్యపథకమును తయారుచేయండి.